రెడ్‌క్రాస్ కు పవర్ గ్రిడ్ కార్పొరేషన్ రూ.70 లక్షల విరాళం

ఈ నిధులతో రక్తనిధి ఆధునీకరణకు ఒప్పందం

ఒప్పందంపై సంతకాలు చేసిన కలెక్టర్, పవర్‌గ్రిడ్ అధికారులు

విశాలాంధ్ర-విజయనగరం: జిల్లాలోని ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యం లోని రక్తనిధిని రూ.70 లక్షల వ్యయంతో ఆధునీకరించి రానున్న రోజుల్లో రోగుల అవసరాలకు అనుగుణంగా ప్లేట్ లేట్ లు వంటివి అందించనున్నారు. పవర్ గ్రిడ్ కార్పొరేషన్ సంస్థ అందించే రూ.70 లక్షల విరాళంతో రెడ్‌క్రాస్ రక్తనిధిని ఆధునీక రణకు ఏర్పాట్లు చేయనున్నారు. ఈ మేరకు రెడ్‌క్రాస్ జిల్లా అధ్యక్షులుగా వ్యవహ రిస్తున్న కలెక్టర్ ఏ.సూర్యకుమారి, పవర్‌గ్రిడ్ సంస్థకు చెందిన సికింద్రాబాద్‌లోని దక్షిణ ప్రాంత చీఫ్ జనరల్ మేనేజర్ పి.కె.హరి నారాయణన్ మధ్య సోమవారం ఒక ఒప్పందం కుదిరింది. దీని ప్రకారం పవర్‌గ్రిడ్ సంస్థ తన కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద రెడ్‌క్రాస్ రక్తనిధి ఆధునీకరణ కు నిధులు సమకూరుస్తుంది. ఈ నిధులతో రెండు నెలల్లో జిల్లా కేంద్రంలోని రక్తనిధిలో ఆధునిక పరికరాలు ఏర్పాటు చేసి మారుతున్న అవస రాలకు అనుగుణంగా ప్లేట్‌లేట్ లు తగ్గిన వారికి వాటిని అందించడం కోసం రక్తదాతలు దానం చేసిన రక్తాన్ని సెల్ ల రూపంలోకి మార్పు చేసి నిల్వ చేస్తారు. వచ్చే జనవరి నెలాఖరుకు రక్త నిధి ఆధునీకరణ పూర్తి చేస్తామని రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ కె.ఆర్.డి.ప్రసాద రావు చెప్పారు. పవర్‌గ్రిడ్ సంస్థ గతంలో అడ్వాన్సుడ్ లైఫ్ సపోర్ట్ అంబు లెన్స్ కుడా రెడ్‌క్రాస్ సంస్థకు అందజేసిందని పేర్కొంటూ జిల్లాలో రెడ్‌క్రాస్ కార్యక్రమాలకు సహకరిస్తున్న పవర్ గ్రిడ్ కార్పొరేషన్ కు జిల్లా కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. త్వరలోనే రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో నేత్ర నిధిని కుడా ప్రారంభిస్తున్నట్టు కలెక్టర్ తెలిపారు. రక్త నిధి ఆధునీకరణ ద్వారా ఈ జిల్లాలో రోగుల అవసరాలను తీర్చేందుకు మరిన్ని సౌకర్యాలు సమకూరుతాయని పవర్ గ్రిడ్ సంస్థ చీఫ్ జనరల్ మేనేజర్ పి.కె.హరిహరన్ తెలిపారు. కార్యక్రమంలో పవర్ గ్రిడ్ సీనియర్ డి.జి.ఎం. చంద్ర సేన్, రెడ్ క్రాస్ కార్యదర్శి సత్యం, ముఖ్య ప్రణాలికా అధికారి పి.బాలాజీ, రెడ్ క్రాస్ కోశాధికారి హేమా రావు తదితరులు పాల్గొన్నారు. పవర్ గ్రిడ్ అధికారులకు జిల్లా కలెక్టర్ జ్ఞాపిక బహుకరించారు.

కార్మిక హక్కులను కాలరాస్తున్న మోడీ ప్రభుత్వానికి పతనం తప్పదు

ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో వక్తలు

విశాలాంధ్ర-బొబ్బిలి: నిరంతరం కార్మిక హక్కుల సాధన కోసం పోరాటాల కొనసాగిస్తున్న ఏఐటీ యూసీ 103 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పట్టణం జండా మహల్ సెంటర్ వద్ద ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ మునకాల శ్రీనివాస్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా జాతీయ జెండాను, భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యదర్శి ఓమ్మి. రమణ జెండా ఆవిష్కరణ చేయగా ఏఐటీయూసీ జెండాను సిపిఐ బొబ్బిలి నియోజవర్గ కార్యదర్శి ప్రముఖ సీనియర్ న్యాయవాది కండాపు ప్రసాదరావులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1920 అక్టోబర్ 31న బొంబాయిలో వాడరేవు కార్మికులతోఆలిండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్‌గా ఏఐటియుసి ఏర్పడిందని. అదేస్ఫూర్తితో నాటి నుండి నేటి వరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై ఎప్పటికప్పుడు పోరాటాల నిర్వహిస్తూ ప్రభుత్వ రంగసంస్థల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ నిత్యం కార్మికుల మధ్య ఉన్న సంఘం బలోపేతానికి కార్మికవర్గం ఐక్య ఉద్యమాలతో ముందుకుసాగాలని ఆకాంక్షిం చారు. ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ మునకాల శ్రీనివాస్ మాట్లాడుతూ వీధివిక్రయదారుల హక్కుల సాధనకు భవిష్యత్తులో మరిన్ని పోరాటాలు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కోట అప్పన్న, ఏఐఎస్ఎఫ్ బొబ్బిలి డివిజన్ కార్యదర్శి బి రవికుమార్, స్థానిక నాయకులు రిక్షా మరియు బాల రిక్షా వర్కర్స్ యూనియన్ నాయకులు కొలుసు వెంకట సత్యనారాయణ , ఎల్విఆర్ మూర్తి, కోటిపల్లి రామయ్య, భోగి శ్రీను, శకుంతల, కొలుసు సత్యనారాయణ, వెంపలి బాబ్జి శకుంతల,పాలూరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కార్మికవర్గ శ్రేయస్సే ప్రధాన లక్ష్యంగా ఏఐటీయూసీ నిర్విరామ పోరాటాలు

ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బుగత అశోక్

విశాలాంధ్ర-విజయనగరం రూరల్: భారతదేశ కార్మికవర్గ పోరాటాల్లో ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటియుసి) ది ఒక మహో జ్వల పోరాటం చరిత్ర "విదౌట్ ఎఐటియుసి హిస్టరీ దేర్ ఈజ్ నో ఇండియన్ వర్కింగ్ క్లాస్ మూమెంట్" అని ఈ దేశంలో ఉన్న అన్ని కార్మిక సంఘాలు ఏఐటియుసి మహాసభల్లో సౌహార్దం సందేశాలు ఇస్తూ వాడిన మాటలు అక్షర సత్యాలు, ఎదకోసి, ఎగదోసి అన్న చందాన ఎన్నో పోరాటాలు, ఎన్నో మైలురాళ్ళు 103 ఏళ్ళ సుదీర్ఘ పోరాటంలో అడుగడుగునా దర్శనమిస్తాయని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బుగత అశోక్ తెలియచేశారు. సోమ వారం ఏఐటీయూసీ 103వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా విజయనగరం ఎఐటియుసి జిల్లా సమితి ఆధ్వర్యంలో అమర్‌భవన్ పై, విజయనగరం వి . డ బ్ల్యూ. మార్కెట్ లలో ఎఐటి యుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బుగత అశోక్, మున్సిపల్ కార్యాలయం దగ్గర జిల్లా అధ్యక్షుడు ఎస్.రంగరాజు లు ఏఐటీ యూసీ జెండాలను ఎగురవేసి ఘనంగా జరుపు కున్నారు. అనంతరం బుగత అశో క్ మీడియా లో మాట్లాడుతూ ఏఐటీయూసీ మన భారతదేశంలో మొట్టమొదటి కేంద్ర కార్మిక సంఘం 1920 అక్టోబర్ 31న దేశ వాణిజ్య రాజధానిగా పేరొందిన ముంబాయి నగరంలో ఆవిర్భవించిందన్నారు. నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులపై మును పెన్నడూ లేని రీతిలో దాడులు చేస్తున్నాయని ఆందోళన వ్యక్తంచేశారు. పెట్టుబడిదారులకు ఇప్పటివరకు కలగా ఉన్న కార్మిక చట్టాలు మార్పు పైన మోడీ ప్రభుత్వం ప్రధాన దృష్టిని కేంద్రీ కరించిందన్నారు. వర్కర్స్ నియామకం తొలగింపు ల్లో పూర్తి స్వేచ్ఛను యాజమాన్యాలకు దారాదత్తం చేసే నిర్ణయాలు చేసే కుట్రలో ఉందన్నారు. భారత దేశంలో కార్మిక వర్గం నెత్తురు చిందించి ప్రాణ త్యాగాలు చేసి సాధించిన కార్మిక చట్టాలను రూపు మాపి బడా కార్పొరేట్ యాజమాన్యాలకు కార్మికులని కట్టుబానిసలుగా మార్చే దుర్మార్గాలకి పాల్పడుతున్నదన్నారు. దేశవ్యాప్తంగా ఉన్నటువంటి ప్రభుత్వరంగాలను పరిరక్షించేం దుకు, కార్మిక చట్టాలను కాపాడుకునేందుకు దేశ వ్యాప్తంగా కార్మికులు పోరాటాలకు సన్నద్ధం కావాలని బుగత అశోక్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా కార్యదర్శులు కె.వి.రమణ, పురం అప్పారావు, జిల్లా కార్యవర్గ సభ్యులు కె.శ్రీనివాస్, ఏ.రాములు, విశాలాంధ్ర బుక్ హౌస్ జిల్లా ఇన్చార్జ్ సయ్యద్ ఇబ్రహీం, అప్పరుబోతు జగన్నాధం, కె.సూర్య నారాయణ, పి.శ్రీను, చిన్న, నడిపేన పాపు నాయుడు, మురళి, ఎల్.అప్పన్న, గోపాలు, హరీష్, వాసు మరియు కార్మికులు పాల్గొన్నారు.

గజపతినగరం: మండలంలోని గజపతినగరం ఏఐటి యుసి కార్యాలయం ఆవరణ లో ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గజపతినగరం మండల పార్టీ నాయ కులు గేదెల రామునాయుడు జండా ఎగరవేశారు ఆయన మాట్లాడుతూ నాటి చట్టాలను మరల సాధించుకోవాలంటే సమైక్య పోరాటంతోనే సాధ్యపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏరియా కార్యదర్శి ఎం శ్రీనివాసరావు మరియు కళాసులు పాల్గొన్నారు

ఐక్యతతోనే అభివృద్ధి : కలెక్టర్ సూర్యకుమారి

పట్టణంలో ఐక్యతా ర్యాలీ

విశాలాంధ్ర-విజయనగరంటౌన్: అందరం ఐక్యంగా ఉన్నప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదినోత్సవం సందర్భంగా రాష్ట్రీయ ఏక్తా దివస్‌ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని రింగురోడ్డు భాష్యం స్కూలు నుంచి అల్లూరి సీతారామరాజు విగ్రహం వరకు ఫిట్ ఇండియా రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సూర్యకుమారి మాట్లాడుతూ, సమైఖ్యత ప్రాధాన్యతను ప్రతీఒక్కరూ గుర్తించాలన్నారు. కలిసికట్టుగా ఉంటేనే దేన్నైనా సాధించవచ్చని సూచించారు. గతంలో ఉమ్మడి కుటుంబాలు ఉండేవని, ప్రస్తుతం అన్నీ చిన్నకుటుంబాలుగా విడిపోతున్నాయని, దీనివల్ల పలు సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయని చెప్పారు. ఫలితంగా వ్యక్తుల్లో సర్దుబాటు తత్వం కొరవడుతోందన్నారు. విడిపోవడం వల్ల అందరూ నష్టపోతున్నారని చెప్పారు. ఒకరికొకరు తోడ్పాటుతో ఐక్యంగా అందరూ ముందుకు సాగాలని కలెక్టర్ కోరారు. జాతీయ సమైఖ్యతా ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ ఆర్.శ్రీరాములనాయుడు, డిఇఓ కె.వెంకటేశ్వరరావు, జిల్లా యువజన సమన్వయాధికారి విక్రమాధిత్య, పలువురు ప్రముఖులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు, యువత పాల్గొన్నారు.

ఎంపీటీసీ కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి సిదిరి

విశాలాంధ్ర-గరివిడి : పట్టణంలో ఎంపీటీసీ సభ్యుడు బొంపల్లి వెంకట రావు మాతృమూర్తి బొంపల్లి నూక రత్నం అనారోగ్యంతో కొద్ది రోజుల క్రితం కాలం చేశారు. వెంకటరావు ని పరామర్శించడానికి మంత్రి సీదిరి అప్పలరాజు ఆదివారం రాత్రి గరివిడి పట్టణంలో ఉన్న వెంకట్రావు ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆమె మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఆయనతో పాటు గరివిడి గ్రామ సర్పంచ్ ప్రమీల కుమార్, ఉప సర్పంచ్ బమ్మిడి కార్తీక్, ఎంపీటీసీ వలిరెడ్డి లక్ష్మణ , ఎంపీటీసీ,-2 బాగురమేష్, డీసీసీబీ డైరెక్టర్ శివుకు కాంతారావు, ఏఎంసీ డైరెక్టర్స్ కృష్ణ బుజ్జి, నీలాద్రి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నిస్వార్థ కృషీవలుడు సర్దార్ వల్లభాయ్ పటేల్

ఎస్పీ దీపిక

విశాలాంధ్ర-విజయనగరం క్రైమ్: దేశ సమగ్రత, భద్రత కోసం సంస్థానాలుగా ఉన్న యావత్ భారతదేశాన్ని ఒక త్రాటిపై తీసుకువచ్చిన నిస్వార్థ కృషీవలుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ అని జిల్లా ఎస్పీ ఎం. దీపిక కొనియాడారు. ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని "జాతీయ సమైఖ్యతా దినం" గా పరిగణించి, జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో "యూనిటీ రన్"ను సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ దీపిక పాల్గొ సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం, ఈ పరుగులో పాల్గొన్న, పోలీసు అధికా రులు, సిబ్బంది దేశ సమైఖ్యత, భద్రత, అంతర్గత రక్షణను కాంక్షిస్తూ, ప్రతిజ్ఞ చేసిన తర్వాత "యూనిటీ రన్"ను జిల్లా ఎస్పీ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎం. దీపిక మాట్లాడుతూ భారత దేశ ఉప ప్రధానిగా, ప్రప్రథమ హెూం మంత్రిగా సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశానికి నిస్వార్ధంగా, నిజాయితీతో, అంకితభావంతో సేలందించి, దేశ ఐక్యతకు, సౌభాతృత్వానికి, భద్రతకు కృషి చేసారన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థను పరిపుష్టి చేసేందుకు అనేక సంస్థానాలను ప్రభుత్వంలో విలీనం చేశారని చెప్పారు. ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్‌ని స్ఫూర్తిగా తీసుకొని జాతీయ సమగ్రత, భద్రత, సమైఖ్యతకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని, దేశ రక్షణ, అంతర్గత భద్రత ప్రజలు తమవంతు సహకారాన్ని అందించాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు. ఈ సమైఖ్యతా పరుగులో డిఎస్పీలు టి.త్రినాథ్, ఆర్.శ్రీనివాసరావు, ఎల్.మోహనరావు, ఎఆర్ డిఎస్పీ ఎల్.శేషాద్రి, సిఐలు జి.రాంబాబు, బి.వెంకటరావు, సిహెచ్. లక్ష్మణరావు, ఎం.శేషు, ఆర్ఐ చిరంజీవి, పి.నాగేశ్వరరావు, రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

లెండి ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో రాష్ట్రీయ ఏక్తా ప్రతిజ్ఞ

విశాలాంధ్ర-డెంకాడ: స్వాతంత్ర్యానంతరం భారతదేశానికి మొదటి హోంమంత్రి గా పనిచేసిన సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని జాతీయ ఐక్యత దినోత్సవం లేదా రాష్ట్రీయ ఏక్తా దివస్ ప్రతి సంవత్సరం అక్టోబర్ 31న జరుపుకుంటున్న సంధర్భముగా లెండి ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు ఏక్తా ప్రతిజ్ఞను చేపట్టినట్లు సంస్థ వైస్ ప్రిన్సిపాల్ జిల్లా జాతీయ సేవా పథకం అధికారి ఆచార్య హరిబాబు తమ్మినేని తెలిపారు. యువతలో జాతీయతా భావం, ఐక్యత పై వున్న ఆశా భావాన్ని వెలికితీసే దిశగా భారత ప్రభుత్వం ప్రతి సంవత్సరం జాతీయ స్థాయి లో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని అందు పాల్గొనడానికి తమ కళాశాల విద్యార్థినీ విద్యార్థులు ఉత్సుకతను చూపించినట్లు తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.వి. రామారెడ్డి, విద్యార్థులను అభినందించగా ఆంగ్ల అధ్యాపకురాలు మహాలక్ష్మి, జ్యోత్స్న మహతి, కావ్య, అనీషా సమన్వయకర్తలుగా వ్యవహరించగా పలువురు ఎన్ఎస్ఎస్ వాలంటీర్ లీడర్స్ ధనుష్, లల్లి, అనూష్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

492 మంది విద్యార్థినిలకు వైద్య పరీక్షలు

విశాలాంధ్ర-వేపాడ: మండల కేంద్రమైన వేపాడ శివారు బక్కు నాయుడుపేటలో గల అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాలలో 492 మంది విద్యార్థినులకు సోమవారం వైద్య పరీక్షలు చేయడం జరిగిందని దంత వైద్య నిపుణులు దివ్యవాణి అన్నారు. అలాగే విద్యార్థినిలకు కావలసిన మందులను ఉచితంగా అందించడం జరిగిందన్నారు. ఈ వైద్య శిబిరంలో కంటి శాస్త్ర వైద్య నిపుణులు అరుణకుమారి అర్.బి.ఏస్.కే మేనేజర్ ప్రశాంత్ కుమార్ పాల్గొని కంటి పరీక్షలు నిర్వహించి విద్యార్థినులకు సూచనలు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ యు. ఉషారాణి పాఠశాల ఏఎన్ఎం దిప ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ముత్యాలమ్మ ఆశా వర్కర్ రవణమ్మ పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాలలో సమైక్యతా ప్రతిజ్ఞ

విశాలాంధ్ర-తెర్లాం: భాడంగి మండలంలో సోమవారం జాతీయ సమైక్యతా దినోత్సవ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల, బాడంగి లో ప్రిన్సిపాల్ వి. శంకరరావు నాయకత్వం లో సమైక్యతా ప్రతిజ్ఞ చేసారు. ఇందులో ఎన్ ఎస్ ఎస్ పీఓ డి.సూర్యనారాయణ ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ధర్మవరంలో జాతీయ ఐక్యతా ర్యాలీ నిర్వహణ

విశాలాంధ్ర-శృంగవరపుకోట : మండలం లోని ధర్మవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలలో ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదినోత్సవం సందర్భంగా జాతీయ ఐక్యతా దినోత్సవ ర్యాలీని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం బి.లక్ష్మి, పీఎంసీ చైర్మన్ తగరం పూడి రమణ, పాఠశాల ఉపాధ్యాయులు పొట్నూరు శ్రీరాములు, వీఈ సత్యనారా యణ, చిప్పాడ శ్రీనివాసరావు, రహీం షేక్ లాల్, కుసుమ, కళ్యాణి తదితరుల ఆధ్వర్యంలో జాతీయ ఐక్యత ర్యాలీని ధర్మవరం గ్రామంలో నిర్వహించారు.

బోనంగి ఉపాధ్యాయురాలికి నేడు విజయవాడలో సత్కారం

విశాలాంధ్ర-గంట్యాడ : మండలంలోని బోనంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయురాలు పత్తి సుగుణా వతి న్యూఢిల్లీకి చెందిన జెడ్ఐఐ ఈఐ రూపాంతర వారిచే విజయవాడ హోటల్ గ్రాండ్ లో జరిగే అపూర్వ సత్కారానికి హాజరు కమ్మని రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ సర్వ శిక్ష విభాగం వారిచే ఉత్తర్వుల మేరకు ఉపాధ్యాయిని పత్తి సుగుణావతి మంగళవారం హాజరుకానున్నారు. ఈ సందర్భంగా ఉన్నత పాఠశాల హెచ్ఎం వివి నరసింగరావు, ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు గ్రామ స్తులు అభినందనలు తెలియజేశారు. ఈ అవార్డుకు ముఖ్య కారణం విద్యార్థులకు పాఠ్యాంశ బోధనలో క్షేత్ర పర్యటనలు స్వయంగా జరిపి విద్యార్థులలో అవగాహనకు ఎనలేని కృషిని జరిపిన కారణంగా వారికి ఈ సత్కారం జరుగుతుందని తెలిపారు. ఈ రకంగా బోధనాపరంగా మెళకువలు నేర్పిన మంచి బోధన నేర్పరి. గతంలో కూడా ఇదే సంస్థ వారు న్యూఢిల్లీలో ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపిక చేసి గుర్తించుట విశేషం.

ప్రతి ఒక్కరిలో జాతీయ సమైక్యత భావం పెంపొందాలి

ఇన్‌ఛార్జి కలెక్టర్ ఆనంద్

విశాలాంధ్ర పార్వతీపురం/పార్వతీపురం టౌన్: ప్రజలందరిలో దేశభక్తి, జాతీయ సమైక్యతాభావం పెంపొందించాలని ఇంచార్జ్ కలెక్టరు ఒ. ఆనంద్ అన్నారు.జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి అయన ముఖ్య అతిధిగా హాజరైనారు. సోమవారం ఉదయం జూనియర్ కళాశాల మైదానం నుండి ప్రారంభమైన ఎక్ తా రన్ కార్యక్రమానికి జెండా ఊపి ప్రారంభించి అందులో పాల్గొన్నారు. అనంతరం జిల్లా ప్రభుత్వ కార్యాలయాల సముదాయం (ఆర్.సి.యం. స్కూలు గ్రౌండు) లో ఏర్పాటుచేసిన సభలో సర్దార్ వల్లభాయి పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యా నంతరం దేశంలో గల అనేక స్వతంత్ర్య సంస్థానాలను భారతదేశంలో విలీనంచేసి సమైక్య భారతాన్ని నిర్మించటంసర్దార్ వల్లభాయి పటేల్ ధృడ సంకల్పంవల్లనే సాధ్యమైనదన్నారు. ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని, ఈ సందర్భంగా సర్దార్ వల్లభాయి పటేల్ స్వాతంత్రోద్యమం అనంతరం చేసిన సేవలను గుర్తుచేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు పాఠశాల స్థాయినుండి క్రీడలలో పాల్గొనాలని, ఆరోగ్యం కాపాడుకోవాలని తెలిపారు. జిల్లా క్రీడల చీఫ్ కోచ్ ఎస్. వేంక టేశ్వర రావు మాట్లాడుతూ జాతీయ సమైక్యతా దినోత్సవం సంధర్భంగా జిల్లా వ్యాప్తంగా విద్యాసంస్థలలో నూటయాభై ర్యాలీలు నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారి ప్రభాకరరావు, జిల్లా విద్యాశాఖాధికారి డా.ఎస్. డి.వి.రమణ, మునిసిపల్ కమీషనరు జె.రామఅప్పలనాయుడు, ట్రైబల్ వెల్ఫేర్ ఉప సంచాలకులు సూర్యనా రాయణ, కలెక్టరు కార్యాలయ ఇ సెక్షను సూపరింటెండెంటు జి.శ్రీరా మమూర్తి, ఎన్.సి.సి. అధికారి డి.వి.వి.ఎస్.గుప్త, ఎన్.సి.సి. క్యాడెట్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

అగ్రి బాధితులకు సత్వరం న్యాయం జరగాలి

విశాలాంధ్ర -పార్వతీపురం రూరల్/బెలగాం: అగ్రిగోల్డ్ కస్టమర్స్ & ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం పార్వతీపురం మన్యం జిల్లా పార్వతీపురం మండల రెవిన్యూ ఆఫీసర్ శివన్నారాయణకు అగ్రిగోల్డ్ బాధితులకు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన హామీని వెంటనే అమలుచేయాలని, అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గెంబలి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందచేశారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ అగ్రిగోల్డ్ బాధితు లకు ఆరు మాసాల్లో పూర్తి న్యాయం చేస్తానని, కోర్టు విషయం, కంపెనీ సంగతి తాను చూసుకుంటానని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గత ఎన్నికల ముందు పదే పదే ఆయాసభలలో వాగ్దానాలు ఇచ్చారని, 20 వేల లోపు బాధితులకు న్యాయం చేకూర్చినందుకు అభినందనలు తెలియ చేస్తూ, మిగిలిన 20 వేల పైబడిన డిపాజిట్ చేసిన ఖాతాదారులందరికీ పూర్తి మొత్తాలను తక్షణమే మంజూరు చేయాలని లేకుంటే బాధితులు ఆత్మహత్యలకు పాల్పడితే దానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. ముఖ్యమంత్రి చేసిన వాగ్దానం ప్రకారం ఆత్మహత్యలకు, అసహజ మర ణాలకు గురైన బాధిత కుటుంబాలకు పది లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు డా. రఘుమండల మురళీ, పి. కామేశ్వరరావు, బాసిగాన వెంకటరమణ (చిరు), వెల్లంకి శ్రీనివాసరావు, వి. వెంకటరమణ పాల్గొన్నారు.

అగ్రిగోల్డ్ సమస్య పరిష్కారం చేయండి

అగ్రిగోల్డ్ పోరాట రాష్ట్ర అధ్యక్షుడు ఈవీ నాయుడు



విశాలాంధ్ర-కురుపాం: రాష్ట్ర ప్రభుత్వం అగ్రిగోల్డ్ బాధితులకు తక్షణమే న్యాయం చేయాలని అగ్రిగోల్డ్ సమస్య పోరాటం రాష్ట్ర అధ్యక్షుడు ఈవీనాయుడు డిమాండ్ చేశారు. సోమవారం అగ్రిగోల్డ్ ఏజంట్ లతో కలిసి తహశీల్దార్ ఆర్. రమేష్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పాదయాత్ర లో అగ్రిగోల్డ్ మదుపుదారులకు తప్పనిసరిగా న్యాయం చేస్తామని హామీ ఇచ్చినమాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర మంతటా నిరసనలు జరుపుతున్నామని అందులో భాగంగానే అన్ని తహశీల్దార్ కార్యాలయాల్లో వినతిపత్రం సమర్పించడం జరుగుతుందన్నారు.

అభివృద్ధి పనులకు కౌన్సిల్ ఆమోదం

విశాలాంధ్ర -సాలూరు రూరల్: మున్సిపాలిటీ పరిధిలో పలు అభివృద్ధి పనులకు పాలకవర్గం ఆమోదం తెలిపింది. సోమవారం మున్సిపల్ ఛైర్‌పర్సన్ పువ్వల ఈశ్వరమ్మ అధ్య క్షతన పురపాలకవర్గం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అజెండాలో పొందుపరిచిన పలు అంశాలను పాలకవర్గం ఆమోదించింది. 15వ ఆర్థిక సంఘ నిధుల ద్వారా రోడ్లు, కాలువలు, వాటర్ వర్క్స్ వంటి పనులకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. 1వ వార్డు కౌన్సిలర్ కొనిసి వరలక్ష్మి మాట్లాడుతూ రైల్వేస్టేషన్ రోడ్ దగ్గర ఉన్న 39 కుటుంబాలకు మంచినీటి సౌకర్యం కల్పించాలని కోరారు. మున్సిపల్ కమిషనర్ హనుమంతు శంకర్రావు మాట్లాడుతూ రైల్వేస్టేషన్ రోడ్ దగ్గర ఉన్న ఇండ్లకు త్రాగునీటి సౌకర్యం కల్పించే అవకాశం లేదన్నారు. వారంతా ప్రభుత్వ స్థలాలలో ఇండ్లు నిర్మించుకున్నారన్నారు. కుళాయి కనెక్షన్‌లు కల్పించాలంటే ఇంటిపన్ను చెల్లించాలన్నారు. శివాలయంనకు వెళ్లే రహదారి విస్తీర్ణం ఎంతోకొలచి, దానికి అనుగుణంగా మొక్కలు నాటాలని కౌన్సిలర్ వరలక్ష్మి కోరారు. 16 వార్డు కౌన్సిలర్ రాపాక మాధవరావు మాట్లాడుతూ విద్యుత్ దీపాలను తమ స్వంత నిధులతో ఏర్పాటు చేస్తున్నామని, మున్సి పల్ అధికారులు సరైన రీతిలో స్పందించడం లేదన్నారు. పట్టణంలో అపారిశు ధ్యం అధికంగా ఉందని,రోడ్లపై దుమ్ము, ధూళి అధికంగా ఉందని వైస్ ఛైర్మన్ వంగపండు అప్పల నాయుడు, కౌన్సిలర్ గిరిరఘు,గొర్లి వెంకటరమణలు సభ దృష్టికి తీసుకువచ్చారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ పనితీరు సరిగా లేదని ఆరోపించారు. కార్యక్రమంలో వైస్ ఛైర్‌పర్సన్ జర్జాపుదీప్తి కౌన్సిలర్లు పప్‌ఒల లక్ష్మణ, శ్రీనివాసరావు ముషిడిపల్లి సరోజిని కౌన్సిలర్ లు పాల్గొన్నారు.

ఘనంగా ఏక్తా దివాస్....

విశాలాంధ్ర-కురుపాం: జాతీయ ఐక్యత దినోత్సవం ను మండ లంలోని పలుచోట్ల ఘనంగా నిర్వహించారు. సోమవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఐక్యతపై నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. గుంజరాడ ప్రాథమిక పాఠశాల లో సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉక్కు మనిషి ఖ్యాతి ని విద్యార్థులు కు వివరించారు.

కోరన్న-మంగన్న స్ఫూర్తితో పోరాడదాం

సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామేశ్వరరావు

విశాలాంధ్ర-కురుపాం: కోరన్న-మంగన్న స్ఫూర్తితో మన్యంలో గిరిజన సమస్యలపై పోరాడుదామని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పీ. కామేశ్వరరావు అన్నారు, సోమవారం మండలంలోని కాండబారిడి లో సీపీఐ ఆధ్వర్యంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కుండంగి లింగరాజు అధ్యక్షతన కోరన్న-మంగన్న వర్ధంతి సభ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఆయన మాట్లాడుతూ, మన్యంలో గిరిజనులు అణచివేత, ఆర్థిక పీడన, గిరిజనులపై భూస్వాముల దాడులను అరికట్టాలని దున్నేవాడికి భూమి, దోపిడీ, వెట్టిచాకిరీ నుండి విముక్తి, అటవీహక్కులన్నీ గిరిజ నులకే చెందాలని సీపీఐ నాయకత్వంలో విముక్తిపోరాటాలు జరిగాయన్నారు. అడవిలో సహజంగా లభించే అటవీ సంపద, అటవీ ఉత్పత్తులను భూస్వాములు, వ్యాపార దళారీలు, అటవీ అధికారులు మూకుమ్మడిగా దౌర్జన్యం చేసి దోచు కుంటున్న పరిస్థితులో, దోపిడీ, అణచివేత అటవీహక్కులన్నీ గిరిజనులకే చెందాలని 1967 అక్టోబర్ 31న మొండింఖల్ గ్రామంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో బహిరంగ సభకు బయల్దేరుతున్న గిరిజనులను పీ.లేవిడి వద్ద భూస్వామ్య గూండాలు కాపుకాసి కాల్పులు జరిపగా, యువకుడైన మంగన్న తుపాకీ తూటాకు బలై అక్కడక్కడే మరణించాడు, కోరన్న తలపై పెద్ద బండరాయి తో కొట్టి చంపారనీ, అమరవీరుల స్ఫూర్తితో సమస్యలు పై ఉద్యమించాలని సూచించారు. శ్రీకాకుళం గిరిజన రైతాంగ సాయుధ పోరాటానికి కోరన్న-మంగన్న ల బలిదానం గిరిజన ఉద్యమానికి ఊపునిచ్చిందనీ , గ్రామ సంఘాల కూడ కట్టే పేరుతో ఉద్యమం ఊరూరు వ్యాపించి గిరిజనం గూడేల్లో దోపిడీకి, వెట్టిచాకిరీ రూపుమాపాలని రాజకీయ చైతన్య సమావేశాలు జరిపేవా రన్నారు. పోరాటంలో 380మంది అమరులయ్యారు, అనేకమంది గిరి జన ఉద్యమకారులు ఏళ్ళతరబడి జైలు శిక్షలు అను భవించారు, ఉద్యమ ఫలితంగా వెట్టిచాకిరీ విముక్తి అయింది, జిల్లా కార్యదర్శి కూరంగి మన్మధరావు,జిల్లా సహాయ కార్యదర్శి తోట జీవన్న లు, మాట్లాడుతూ బంజర భూములు, పోరం భూములు, మిగులుపోడుభూములు, అటవీహక్కులన్నీ సాధించుకోవడం జరిగింది. ఐటీడీఏ లు, జీసీసీలు, గిరిజన ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధించి పెట్టింది ఈ గిరిజన ఉద్యమం, మన్యం జిల్లాగా ఆవిర్భించిన మన్యంలో గిరిజనులు అనేక ప్రధాన సమస్యలతో సతమతమవుతున్నారని,గిరిజనుల సమస్యలను పరిష్కరించు కొనేటట్లు ముందుకు సాగేందుకు సీపీఐ ఆధ్వర్యంలో జరుగుతున్న కోరన్న-మంగన్న వర్ధంతి సభకు మన్యంలో ఉన్న గిరిజనులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు, కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు బుడితి అప్పలనాయుడు, గరుగుబిల్లి సూరయ్య, మండంగి సుశీల జిల్లా సమితి సభ్యులు, సింగన్న, పువ్వల ప్రసాద్,పత్తిక మోహన రావు,మండంగి రాజేష్,కురుపాం,గుమ్మలక్ష్మీ పురం మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పార్టీలకు అతీతంగా పట్టణ అభివృద్ధి : ఎమ్మెల్యే జోగారావు

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: పార్టీలకు అతీతంగా పట్టణాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో చైర్ పర్సన్ బోను గౌరీశ్వరి అధ్యక్షతన కమిషనర్ రామ అప్పలనాయుడు ఆధ్వర్యంలో సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా 14 సచివాలయంల పరిధిలో 2.80కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. ముందుగా పలు వార్డులలో చేపట్టబో తున్న వివిధ అభివృద్ధి పనులు అంశాలతో కూడిన తీర్మానాన్ని సభలో చదివి వినిపించారు. అనంతరం ఇంకా వార్డులలో ఏమైనా సమస్యలు ఉంటే సభ దృష్టికి తీసుకు రావాలని ఎమ్మెల్యే సూచించగా పలు వార్డుల కౌన్సిలర్ సభ్యులు వార్డుల పరిధిలో గల చిన్న చిన్న సమస్యలు సభ దృష్టికి తీసుకు రాగా వాటన్నిటిని పరిష్కరించే దిశగా కృషి చేయడం జరుగుతుందని చైర్ పర్సన్ తెలిపారు. పురపాలక సంఘం సమగ్ర అభివృద్ధి కొరకు పూర్తిస్థాయిలో కృష జరుగుతుందని అందుకు పార్టీలకు, ప్రాంతాలకు అతీతంగా అన్ని వార్డులను పూర్తి స్థాయి అభివృద్ధి చేసేలా చర్యలు తీసుకుంటామని, ఇందులో ఏ ఒక్క కౌన్సిలర్ తమ వార్డులో అభివృద్ధి పనులు చేయించేందుకు సిద్ధంగా ఉన్నట్లు అయితే వారు ముందుకు వచ్చి పనులు చేయొచ్చు అని వారికి నేరుగా పనులు ఇస్తామని పురపాలక సంఘం అభివృద్దే తమ లక్ష్యం అని ఎమ్మెల్యే తెలిపారు.అలానే వచ్చే ఏడాది మార్చి ఆఖరుకు టిడ్కో గృహాల నిర్మాణం పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఐ గున్నేశ్వరరావు, ఫ్లోర్ లీడర్ మంత్రి రవికుమార్, వార్డు కౌన్సిలర్ సభ్యులు, కోప్షన్సభ్యులు, పట్టణ ప్రణాళిక విభాగ అధికారి కనకారావు అసిస్టెంట్ ఇంజనీర్ ఆనంద్, సానిటరీ ఇన్స్పెక్టర్ మురళి మెప్మా విభాగం రెవెన్యూ విభాగం అధికారులు పాల్గొన్నారు.

అమ్మ సేవాసమితి సేవలు అభినందనీయం: ఎమ్మెల్యే జోగారావు

విశాలాంధ్ర-పార్వతీపురం/బెలగాం: జిల్లెళ్ళమూడి అమ్మ సేవాసమితి ఆధ్వర్యంలో 450రోజులుగా పార్వతీపురం మన్యం జిల్లా ఆసుపత్రివద్ద నిర్వహిస్తున్న అన్నదానకార్యక్రమాన్ని,వారి సేవలను ఎమ్మెల్యే జోగారావు అభినందించారు.సోమవారం ఆయన వారి సేవా కార్యక్రమాలను ఆసుపత్రి వద్దకు విచ్చేసి పరిశీలించారు. ఆయన అన్నదాన కార్యక్రమాన్ని, దుప్పట్లును పేదలకు, రోగులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్, జిల్లా ఆసుపత్రిల సమన్వయ అధికారి డాక్టర్ వాగ్దేవి, ఎన్‌జిఓ జిల్లా ప్రెసిడెంటు కిషోర్, అమ్మా సేవాసమితి సభ్యులు గంటేడ సోమేశ్వరరావు, గంటేడ చిన్నంనాయుడు, బి.శ్రీరాములు సభ్యులు బిసిహెచ్ శ్రీరామ్మూర్తి. శీలంకి త్రినాధరావు, జి.దాలినాయుడు, బి.గంగునాయుడు బి.అడివినాయుడు తదితరులు పాల్గొన్నారు.

గిరిజన హెల్త్ అసిస్టెంట్ల అంతర్ జిల్లా బదిలీలను నిలిపివేయాలి : కలెక్టర్ కు గిరిజన సంఘాల వినతి

విశాలాంధ్ర-కురుపాం: పార్వతీపురం ఐటిడిఏ పరిధిలో ఉప ప్రణాళిక మండ లాల్లో జీఓ 388 ప్రకారం ఇరవై ఒక్క మంది హెల్త్ అసిస్టెంట్స్ నియమించి వారి ద్వారా గిరిజన ప్రాంతాల్లో గిరిజనులకు మెరుగైన వైద్యం అందిస్తున్నారు. అయితే వీరిని ఫ్యామిలీ ఫిజీషియన్ పేరుతో వారికి అంతర్ జిల్లా బదిలీ చేయడం సరైన నిర్ణయం కాదని గిరిజనాభ్యుదయ సంఘం, గిరిజన సమాఖ్య, గిరిజన విద్యార్థి సంఘాలు ద్వారా అభిప్రాయం వ్యక్తం చేస్తున్నాం.దీని వల్ల గిరిజన ప్రాంతాల్లో వైద్యానికి ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉంది. మైదానం ప్రాంతంలో రెండు సచివాలయంనకు ఒక క్లస్టర్ ఏర్పాటు చేశారని అదే గిరిజన ప్రాంతంలో నాలుగు సచివాలయాలు ఒక క్లస్టర్ ఏర్పాటు చేయడం వల్ల ఈ సమస్య ఏర్పడిందని మైదానం ప్రాంతం వలె గిరిజన ప్రాంతంలో కూడా రెండు సచివాలయంలో ఒక క్లస్టర్ ఏర్పాటు చేసి వీరు అందని మన్యం జిల్లాలోనే కొనసాగించేందుకు చర్యలు తీసుకోవాలని పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేయడం జరిగింది. కార్యక్రమంలో ఆరిక.చంద్రశేఖర్, దుక్క సీతారాం, గౌరమ్మ తదితరులు పాల్గొన్నారు.

తాడికొండ గడప గడప కు మన ప్రభుత్వం



విశాలాంధ్ర-గుమ్మలక్ష్మీపురం : మండలం తాడికొండ పంచాయతీలో ఈరోజు మాజీ ఉప ముఖ్యమంత్రి కురుపాం ఎమ్మెల్యే పాముల పుష్ప శ్రీవాణి పాల్గొన్నారు. వొండ్రు బంగి, చాపరాయి జంగిడి భద్ర, అడ్డంగి జంగిడి భద్ర, శిఖరపాయి, కప్ప కళ్ళు,ఎగువ తాడికొండ, దిగువ తాడికొండ,గడప గడప కి వైసీపీ ప్రభుత్వం నిర్వహించి గ్రామస్తులు లో మమేకమై ప్రజలు సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలు తమకు అందుతున్న పథకాలు సంతృప్తి తెలియజేసారు. అక్కడక్కడ కొన్ని లోటుపాట్లు ఉన్నాయని తెలియజేసారు. అలాగే మారుమూల గిరిజన గ్రామాలు కావడం తో మొబైల్ సిగ్నల్ కు చాలా ఇబ్బంది అవుతుంది అని తెలియజేసారు. ఎమ్మెల్యే ప్రత్యేక శ్రద్ధ తో మా గ్రామానికి మరిన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని అడిగారు. ఎమ్మెల్యే వెంట యం.పి.పి. దీనమయ్య, ఇతర సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

కలెక్టరేట్ స్పందనకు 199 వినతులు

జిల్లా కలెక్టర్ సూర్యకుమారి

పోస్టర్ విడుదల చేస్తున్న కలెక్టర్

విశాలాంధ్ర-విజయనగరం: సోమవారం కలెక్టరేట్ నందు నిర్వహించిన స్పందన కు ప్రజల నుండి 199 వినతులు అందాయి. వీటిలో వైద్య శాఖకు 32, డి.ఆర్.డి.ఏ కు 16, అందగా అత్యధికంగా రెవిన్యూ కు సంబంధించి 122వినతులు, మాన్యువల్ గా 29 అందాయి. ముఖ్యంగా సదరం, పింఛన్లు, ఇళ్ల స్థలాలు, భూ సమస్యలు, గృహాల కోసం విజ్ఞప్తులు వచ్చాయి. ఈ వినతులను జిల్లా కలెక్టరు ఎ. సూర్య కుమారి, జె.సి మయూర్ అశోక్, ఉప కలెక్టర్లు సుదర్శన దొర, సూర్యనారాయణ, పద్మావతి స్వీకరించారు.మండల ప్రత్యేకధికా రులు మంగళవారం సమీక్ష లో ప్రత్యేకంగా ఈ క్రాప్ నమోదు, సఖి బృందాలు, నాడు, నేడు పనులు, అంగన్వాడీ కేంద్రాల్లో స్పాట్ ఫీడింగ్ , ఫామిలీ డాక్టర్ కాన్సెప్ట్, వయోజన విద్య తదితర అంశాల పై ప్రత్యేకంగా సమీక్షించాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. స్పందన అనంతరం కలెక్టర్ అధికారుల తో మాట్లాడుతూ త్వరలో గ్రాడ్యుయేట్ కాన్స్టిట్యూయన్సీ ఎం.ఎల్.సి ఎన్నికలు జరగనున్న దృష్ట్యా ప్రతి ప్రభుత్వ కార్యాలయం లో డిగ్రీ పాస్ అయిన ప్రతి ఉద్యోగి ఓటరు గా నమోదుకావాలని తెలిపారు. ఆయా హెచ్.ఓ.డి లు బాధ్యత తీసుకోవాలని, శాఖ వారీగా ఎంత మంది డిగ్రీ పా సైన వారు ఉన్నారు, ఎంత మంది ఓటరు గా నమోదైనారనే వివరాలను కలెక్టరేట్ కు అందజేయాలని సూచించారు. ఆన్లైన్ లేదా బూత్ లెవెల్ అధికారి ద్వారా నైనా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. సచివాలయ సిబ్బంది, వాలంటీర్‌లు కూడా వెంటనే నమోదు చేసుకోవాలన్నారు. స్పందన లో బాక్ లాగ్ క్రింద 4వ తరగతి ఉద్యోగం ఉత్తర్వులను అంధ మహిళకు అందజేశారు. ఈమె ను గిరిజన సంక్షేమశాఖ లో నియమించారు. అలాగే దివ్యంగుల శాఖ అధ్వర్యంలో ఒక వికలాంగునికి 9వేల రూపాయలు విలువైన ట్రై సైకిల్ ను అందజేశారు.

జిల్లా స్థాయి యువజనోత్సవాల పోస్టర్ విడుదల

విజయనగరం జిల్లా యూత్ ఫెస్టివల్ ఉత్సవాలకు సంబంధించి పలు సాంస్కృతిక కార్యక్రమాల పోటీలను నవంబర్ 10 న మహారాజ సంగీత కళాశాల నందు నిర్వహిస్తున్నారు. అందుకు సంబంధించిన పోస్టర్ ను కలెక్టర్ సూర్యకుమారి స్పందన లో ఆవిష్కరించారు. కూచిపూడి, భరత నాట్యం,ఒడిసి, మణిపురి, కథకు నృత్యాలు పోటీలు, కర్నాటిక్, హిందూస్థాని సంగీతం, జానపద గీతాలు, నృత్యాలు తదితర పోటీలు నిర్వహిస్తున్నారు. ఆసక్తి గల వారు నవంబర్ 8 లోగా దరఖాస్తులు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. గావ్‌జఱఓఏఋఖ్రశీశీ మెయిల్ కు పంపాలని, వివరాలకు 82475 54334 నెంబర్ కు వాట్సప్ చేయాలని తెలిపారు. జిల్లా స్థాయి లో ఎంపికైన వారు రాష్ట్ర స్థాయి , జాతీయ పోటీలలో పాల్గొంటారని అన్నారు.

స్పందన అర్జీలు సకాలంలో పరిష్కరించాలి

మన్యం జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ ఆనంద్

విశాలాంధ్ర-పార్వతీపురం/పార్వతీపురం టౌన్: స్పందన అర్జీలు గడువు లోపల పరిష్కరించాలని ఇంచార్జ్ కలెక్టర్ ఓ.ఆనంద్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. వచ్చిన అర్జీలు పరిష్కారానికి సంబంధిత అధికారులతో వెంటనే మాట్లాడి పరిష్కరించాలని తెలిపారు. మండల స్థాయి సమస్యలపై అధికారులతో ఫోన్ లో మాట్లాడారు. జిల్లాలోని వివిధ మండలాల నుండి వచ్చిన ప్రజలు తమ వ్యక్తిగత, సామాజిక సమస్యలను పరిస్కరించాలని కోరుతూ అర్జీలు అందజేశారు.స్పందన కార్యక్రమంలో 160 దరఖాస్తులుఅందాయి.స్పందన కార్యక్రమంలో సీతానగరం మండలం నిడగళ్ల గ్రామస్తులు క్వారీలు వలన అనారోగ్యానికి గురవుతున్నా కారణంగా క్వారీలను మూసివేయాలని పి.శ్రీనివాసరావు అర్జీ అందజేశారు.పార్వతీపురం పట్టణానికి చెందిన కే.రాజు స్మశాన వాటిక పనులు సక్రమంగా జరగడం లేదని దానివలన ప్రజలు ఇబ్బందికి గురవుతున్నారని స్మశాన వాటిక పనులు త్వరగా పూర్తి చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. సాలూరు మండలం పగులుచెన్నూరు గ్రామానికి గత మూడు సంవత్సరాలుగా ఫీల్డ్ అసిస్టెంట్ లేనందున గ్రామానికి చెందిన కే.మంగులు కు ఫీల్డ్ అసిస్టెంట్ పోస్ట్ ను ఇప్పించవలసినదిగా గ్రామస్తులు కోరారు. పార్వతిపురం మండలం వెంకంపేట గ్రామ పంచాయతీ పరిధిలో వెంకమ్మ చెరువునుండి పారుగెడ్డ అక్రమణలు తొలగించాలని ఎం.సూర్యనారాయణ దరఖాస్తు అందజేశారు. గరుగుబిల్లి మండలం పెద్దూరు గ్రామానికి చెందిన వి.లక్ష్మి తన సాగులో గల ప్రభుత్వ భూమికి డి పట్టా ఇప్పించాలని కోరారు. సీతానగరం మండలం సూరంపేట గ్రామానికి చెందిన ఎం.మాధవ నాయుడు సదరం సర్టిఫికెట్ మంజూరు చేయాలని కోరారు.మక్కువ మండలం మర్రివానివలస గ్రామానికి చెందిన కె.నూకందొర సర్వే నంబర్ 795-63-6 లో గల తన యొక్క భూమిని రీ సర్వే చేయాలని కోరారు.పార్వతీపురం మండలం కొత్తవలస గ్రామానికి చెందిన పి.విజయలక్ష్మి తమ భూమికిపట్టాదారు పాస్ బుక్, భూమి యాజమాన్య హక్కు పుస్తకం ఇప్పించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో హేమలత వివిధ జిల్లా శాఖల అధికారులు పాల్గొన్నారు.

పట్టభద్రులంతా తమ ఓటును నమోదు చేసుకోండి

మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి

విశాలాంధ్ర-శృంగవరపు కోట: పట్టభద్రులంతా తమ ఓటును త్వరితగతిన నమోదు చేసుకోవాలని మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి పిలుపునిచ్చారు. శృంగవరపుకోట మండలం, భవానినగర్ గ్రామంలో ఉన్న శ్రీగౌరీ విద్యానికేతన్ పాఠశాల ఆవరణలో మండల పార్టీ అధ్యక్షుడు జి.యస్.నాయుడు ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ గ్రాడ్యుయేషన్ ఓటర్ల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన శృంగ వరపుకోట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి మాట్లాడుతూ పస్తుత ప్రభుత్వం నిరుద్యోగులకు సరైన ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో విఫలమైందని ఆరోపించారు. ఓటు నమోదు తేది 07-11-2022 నాటికి ముగియ నుందని తెలిపారు. కాబట్టి ఆంధ్రప్రదేశ్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు ప్రక్రియను, రాష్ట్ర ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని, ఈ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికకు పూర్తి సహకారాన్ని అందించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో భవానినగర్ మిల్క్ సొసైటీ అధ్యక్షులు కాంద్రేగుల విశ్వేశ్వరరావు, శ్రీగౌరీ విద్యానికేతన్ పాఠశాల ప్రిన్సిపాల్ రాము, భవానినగర్ పట్టభద్రులు పాల్గొన్నారు.

గడువులోగా నమోదుచేసుకోండి

గుర్ల: పట్టభద్రుల ఓటరు నమోదుకు నవంబర్ 7 వరకు మాత్రమే గడువు ఉందని పట్టభద్రులు త్వరగా దరఖాస్తు చేసుకోవాలని ఎంపిపి పొట్నూరు ప్రమీల, వైసిపి నాయకులు పొట్నూరు సన్యాసి నాయుడు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. దరఖాస్తులను ఆన్లైన్, ఆఫ్లైన్లో లో ఏ విధంగానైనా చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఆఫ్లైన్లో లో దరఖాస్తు చేయాలనుకునేవారు తాసిల్దార్ కార్యాలయంలో ఓటరు నమోదు కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు.

మెంటాడ: గ్రాడ్యుయేట్ ఎన్నికల సందర్భంగా డిగ్రీ, ఇంజ నీరింగ్, డిగ్రీకి సమాన మైన డిప్లమా, ఓపెన్ డిగ్రీ, ఎంబిబిఎస్, అగ్రికల్చర్, ఆయుర్వేదిక్ డిగ్రీ పట్టభద్రులను గుర్తించి ఓటరు నమోదుకు కృషి చేయాలని ఎంపీపీ రెడ్డి సన్యాసినాయుడు అన్నారు. సోమవారము తన చాంబర్లో అధికారులు, ప్రజా ప్రతినిధులతో ఏర్పాటు చేశారు. సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో ఉన్న ఓటరు లిస్టు రద్దు చేయడం జరిగిందని ఆయన అన్నారు. డిగ్రీ ప్రొవిజనల్ సర్టిఫికేట్ (అట్టేస్టేడ్) ఆధార్ కార్డు, ఓటర్ ఐడి, పాస్ సైజ్ ఫోటో తో స్థానిక తాసిల్దార్, ఆర్డిఓ కార్యాలయంలో అందజేయాలని, లేదా ఆన్లైన్లో కూడా నమోదు చేసుకోవచ్చని ఆయన అన్నారు. కార్యక్ర మంలో తాసిల్దార్ ఆది బాబు, ఎంపీడీవో పాండ్రంకి త్రివిక్రమరావు, వైస్ యం.పి.పి సారిక ఈశ్వరరావు, జడ్పిటిసి అదికారప్రతినిధి లెంక రత్నాకర్ నాయుడు, సర్పంచుల సంఘం అధ్యక్షులు రేగిటి రాంబాబు పాల్గొన్నారు.

ఓటర్ నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలి

గజపతినగరం : పట్టభద్రుల ఓటర్ నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం శివరామకృష్ణ సోమవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టభద్రుల ఓటర్ నమోదు ప్రక్రియ నవంబర్ 7 వ తేదీ ఆఖరు అని ఇంకా ఎవరైనా ఉంటే త్వరగా నమోదు చేసుకోవాలని సూచించారు ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ టిడిపి అభ్యర్థిగా గాదు చిన్ని కుమారి లక్ష్మి విజయానికి కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు లెం క చిన్నం నాయుడు చంద్రశేఖర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

పట్టభద్రుల ఓటర్ నమోదుపై అవగాహన

బొండపల్లి: బొండపల్లి మండలంలోని కనిమేరక గ్రామంలో సోమవారం ఎమ్మెల్సీ ఓటుల నమోదుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఓట్లు చేర్పించడానికి కావలసిన డాక్యుమెంట్లు తీసుకొ నే కార్యక్రమాన్ని టిడిపి నాయకులు బొడ్డు ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగింది ఈ కార్యక్రమంలో పలువురు పట్టభద్రులు నాయకులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఓటర్ల చేర్పుపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలి

సచివాలయ సిబ్బందికి ఎమ్మెల్యే జోగారావు అవగాహన

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: పట్టభద్రుల ఓట్లు చేర్పుపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందని ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు. సోమవారం మున్సిపాలిటీలోని 15 సచివాలయాల పరిధిలో గల సిబ్బందికి పట్టుపదుల ఓట్లు చేరుకుపై ఎమ్మెల్యే అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూవచ్చే ఏడాది మార్చిలో జరగబోయే ఉత్తరాంధ్ర జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సి ఎన్నికలలో భాగంగా పట్టభద్రుల నూతన ఓట్లు చేర్పుపైసచి వాల యంల పరిధిలో గల ఉద్యోగులు, వాలంటీర్లలో ఉన పట్టబద్రులు అంతా త్వరగా తమ ఓట్లు పూర్తి అయ్యేలా త్వరపడాలని, అలానే వాలంటీర్లు పరిధిలో గల పట్టభద్రులు అందరికీ సమాచారం అందించి రెండు రోజులలోపు నమోదు చేయించుకునేలా కృషి చేయాలని సూచించారు.పట్టభద్రుల ఓట్లు చేర్పునకు వచ్చేనెల నవంబర్ 7వ తేదీ ఆఖరు కావడంతో ఇంకా నమోదు చేయించుకోని పట్టబద్రులు త్వరగా నమోదు చేయించెలా సచివాలయంల వారీగా ప్రక్రియ వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకోవాలి సచివాలయం ఉద్యోగు లకు, వాలంటీర్లకు ఆదేశించారు.కార్యక్రమంల మున్సిపల్ చైర్ పర్సన్ బోను గౌరీశ్వరి, వైస్‌చైర్మన్ ఇందుపూరు గున్నేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ రామప్పల నాయుడు, పట్టణ ప్రెసిడెంట్ కొండపల్లి బాలకృష్ణ, పలువురు కౌన్సిలర్ సభ్యులు, సచివాలయం ఉద్యోగులు, వాలంటీర్లు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

కురుపాం: పట్టబద్రులంతా తమ ఓటు హక్కును నమోదు చేసుకుని రాభోయో పట్టబద్రుల ఎంఎల్సీ ఎన్నిక ల్లో సద్వినియోగం చేసుకోవాలని యుటిఎఫ్ పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షుడు తోట.రమేష్ సూచించారు. సోమవారం స్థానిక జూనియర్ కళాశాల లో ఓటు హక్కు నమోదు పై యుటిఎఫ్ ఆధ్వర్యంలో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపాల్ హరికృష్ణ ,అధ్యాపకులు పాల్గొన్నారు.

సర్దార్ వల్లభాయ్ పటేల్‌కు ఘన నివాళులు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: స్థానిక తోట పాలెం లో గల సత్య డిగ్రీ, పీజీ కళాశాలలో సోమ వారం మన భారతదేశ మొట్టమొదటి ఉప ప్రధానమంత్రి ఐరన్ మ్యాన్ ఆఫ్ ఇండియా అయినాసర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదినాన్ని పురస్కరించుకొని నేషనల్ యూనిటీ డే అనగా రాష్ట్రీయ ఏక్తా దివస్ ను జరిపారు. ఈ కార్యక్రమంలో మొట్టమొదటిగా కళాశాల సంచాలకులు డాక్టర్. ఎం. శశిభూషణ్ రావు సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులర్పించారు. తదనంతరము కళాశాల విద్యార్థిని విద్యార్థులు అధ్యాపక బృందముతో జాతీయ సమైక్యత ప్రతిజ్ఞ చేయించారు. కళాశాల ఎన్సిసి విద్యార్థులు యూనిటీ రన్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. ఎం.వి. సాయి దేవమణి, ఎన్సిసి ఆఫీసర్ శ్రీ. ఎం. ఉదయ్ కిరణ్, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ బి.సూరపునాయుడు తదితర్లు పాల్గొన్నారు.

"వల్లభాయ్ పటేల్" జయంతి సందర్భంగా ఐక్యతా దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-డెంకాడ : ఎం.వి.జీ.ఆర్ ఎన్.ఎస్.ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని ఐక్యతా దినోత్సవంగా అక్టోబర్ 25 నుండి 31 వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐక్యతను పెంపొందించడానికి, ప్రతి వ్యక్తి సమగ్రతను మరియు సామరస్యాన్ని పెంపొందించడానికి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు వ్యాస రచన, వక్తృత్వం వంటి అనేక కార్యకలాపాలను నిర్వహించారు.ఎం.వి.జీ.ఆర్ కళాశాల ప్రిన్సిపాల్, మాన్సాస్ కరస్పాండెంట్ డా. కె.వి.ఎల్ రాజు ఉక్కు మనిషి, సర్దార్ వల్లభాయ్ పటేల్‌కు నివాళులు అర్పించారు. అనంతరం ఈవెంట్ విజేతలకు సర్టిఫికెట్లు అందించి, పాల్గొన్న వారందరినీ అభినందించారు.అలాగే కళాశాల క్యాంపస్‌లో ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు నిర్వహించిన ఫిట్ ఇండియా 3.0 ఐక్యత ర్యాలీలో ప్రిన్సిపాల్, వైస్-ప్రిన్సిపాల్, డీన్స్, హెచ్ఓడలు, సిబ్బంది, ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు మరియు విద్యార్థులు పాల్గొని, ఏక్తా దివాస్ సందర్భంగా ఐక్యతా ప్రతిజ్ఞ చేస్తూ, ఐక్యతా దినోత్సవంని ఘనంగా ముగించారు.ఈ కార్యక్రమంలో డా. కె.వి.ఎల్. రాజు, ప్రిన్సిపాల్, ఎస్. మోహన్ కుమార్, స్టూడెంట్స్ డీన్, ఎన్. షణ్ముఖరావు, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్, ఎన్.ఎస్.ఎస్ కోఆర్డినేటర్లు, సిబ్బంది, న్.ఎస్.ఎస్ వాలంటీర్లు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

సంస్థానాలను విలీనం చేసిన మహనీయుడు పటేల్

విజయనగరం క్రైమ్: భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత దేశవ్యాప్తంగా సుమారు 500 సంస్థానాలను భారత ప్రజాస్వామ్యంలో విలీనం చేసిన మహానీయుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ అని ఆ పాఠశాల హెచ్ఎం నాగరాజు, తమన్నా ఫౌండేషన్ వ్యవస్థాపకులు బొడ్డేపల్లి రామకృష్ణారావు అన్నారు. భారత రత్న,ఉక్కు మనిషి సర్దార్ వల్లభబాయ్ పటేల్ 147 వ జయంతిని సోమవారం మండలంలో గుండాలపేట ప్రాథమిక పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా పటేల్ చిత్రపటానికి నివాళు లర్పించారు. కార్యక్రమంలో అంగన్వాడీ ఉపాధ్యాయురాలు పిసిని సరస్వతి, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా పటేల్ జయంతి వేడుకలు

గరివిడి: జాతీయ సమైక్యత దినోత్సవ ర్యాలీలో శ్రీరామ్ విద్యాపీఠం విద్యార్థులు అధ్యాపకులు ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతోత్సవ ఎక్తా దివస్ పురస్కరించుకొని, శ్రీరామ్ జూనియర్ &డిగ్రీ కాలేజ్ ఎన్.ఎస్.ఎస్ పి ఒ లు బాను మూర్తి, గణపతి పిడిబి. శ్రీనివాస్, విద్యార్థులు మరియు జాతీయ క్రీడాకారులు సంయుక్తంగా నిర్వహించిన ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ ర్యాలీలో గరివిడి ఎస్ఐ బి. మురళి, కాలేజీ కరస్పాండెంట్ కమలాకర్, కాలేజీ ప్రిన్సిపాల్ మజ్జి భాస్కరరావు, డాక్టర్ ప్రసన్నలక్ష్మి అకడమిక్ అడ్వైజర్ బి రవి జెండా ఊపి ప్రారంభించారు,యువతకు ఆరోగ్యము జాతీయ సమైక్యత భావాన్ని పెంపొందించే విధంగా నినాదాలు చేస్తూ ఉత్సాహంగా ర్యాలీ కొనసాగించారు.

ఎస్‌కోటలో పటేల్ 147వ జయంతి ఉత్సవాలు

శృంగవరపుకోట : ఎస్.కోట ప్రభుత్వ డిగ్రీ కళాశాల చరిత్ర శాఖ ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ 147వ జయంతి ఉత్సవాలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ సీహెచ్. కేశవరావు, అధ్యాపకులు సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ కేశవరావు మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ ప్రముఖ స్వతంత్ర సమరయోధుడిగా స్వతంత్ర అనంతరం సంస్థానాలను భారత దేశంలో విలీనం కావడానికి కృషిచేసి ప్రముఖుడిగా పేరు పొందారురని కొనియాడారు. చరిత్ర శాఖ ఉపన్యాసకులు చల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ లక్ష్యసాధనలో తిరుగులేని పోరాటంతో నవ భారత నిర్మాణానికి పునాదులు వేసిన శక్తి సర్దార్ వల్లభాయ్ పటేల్ అన్నారు. గాంధీజీ స్ఫూర్తితో జాతీయ ఉద్యమాల్లో అడుగు పెట్టాడని బార్డోలి సత్యాగ్రహం లో విజయవంతంగా నిర్వహించారని భారత జాతీయ కాంగ్రెస్ కి 1931లో 49వ అధ్యక్షుడుగాను పనిచేశారు 1947 భారత స్వతంత్ర చట్టం ద్వారా దాదాపు 563 స్వయంపాలక రాచరిక రాష్ట్రాలను బ్రిటిష్ ఆధిపత్యం కాపాడి ఉక్కుమనిషిగా పేరుపొందారు.

కొత్తవలసలో ఉక్కుమనిషి జయంతి

కొత్తవలస: జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా, భారత దేశ మొట్ట మొదటి హెూం మంత్రి, ఉక్కు మనిషి సర్దార్ వల్లభ భాయి పటేల్ జయంతిని మండల తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ ప్రసాద్ రావు ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో గల పటేల్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. సువిశాల భారత దేశం భిన్నత్వంలో ఏకత్వం గల దేశం అని, అనేక మతాలు గల దేశంలో, ప్రజలు ఒకరిని ఒకరు గౌర వించుకొని ఐకమత్యంతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ పర్యవేక్షకుడు సురేష్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. మండలంలోని గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థులు, సచివాలయాల సిబ్బందిచే సమైక్యత ప్రమాణం చేయించినట్లు మండల ఇ.ఒ.పి.ఆర్.డి. ధర్మారావు తెలిపారు.

గ్రంథాలయంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు

పార్వతీపురం రూరల్: జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి వారి ఆదేశాల మేరకు సోమవారం సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు గరుగుబిల్లి శాఖ గ్రంథాలయంలో ఘనంగా నిర్వహించారు. సర్దార్ వల్లభాయ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గరుగుబిల్లి శాఖ గ్రంథాలయ నిర్వహకులు నల్ల మధుసూదన రావు పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులు పలువురు పాల్గొన్నారు.

అధికార, ప్రతిపక్ష పార్టీల వాగ్వివాదాలతో దద్దరిల్లిన కౌన్సిల్ సమావేశం

విశాలాంధ్ర-బొబ్బిలి : మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు సాధారణ సమావేశం మున్సిపల్ చైర్మన్ వెంకట మురళీకృష్ణ రావు అధ్యక్షతన మున్సిపల్ కౌన్సిల్ సమావేశం హాల్లో నిర్వహించారు. ముందుగా మున్సిపల్ అజెండా కాపీలో ఉన్న పలు అభివృద్ధి పనులకు సంబంధించి కార్యక్రమాలకు కౌన్సిల సభ్యులు అంగీ కారం తెలిపారు. అనంతరం ప్రతిపక్ష పార్టీ కౌన్సిల్ సభ్యులు మూడో వార్డు కౌన్సిల్ సభ్యులు బొత్స సురేష్, పదో వార్డు కౌన్సిల్ సభ్యులు కాకల గోవిందమ్మ, లు తమ వార్డుల్లో అభివృద్ధి పనులు జరగటంలేదని మున్సిపల్ చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. మూడో వార్డు కౌన్సిల్ సభ్యులు బొత్స సురేష్ తమ వార్డు దళిత వార్డ్ ని సామాజిక మరుగుదొడ్ల భవనం వినియోగం లేక మహిళలు రోడ్లపైనే మలవిసర్జన చేసే పరిస్థితి నెలకొన్నాయని , డ్రైనేజీలు విరిగిపోయాయని, ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాల అమలు చేస్తున్నామని చెబుతున్న అమలు జరగటంలేదని ఒక్కసారిగా ఆవేదన వ్యక్తం చేస్తూ ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో అమ్మ ఒడి, విద్యా దీవెన , చేయూత పథకంలో లబ్ధిదారులకు వేసిన నిధుల్లో కొంత విధిస్తున్నారని , కుటుంబంలో ఒక్కరికి అవకాశం కల్పిస్తున్నారని, ప్రజల మౌలిక వసతులు కల్పించలేకపోతున్నారని, దళితుల అభ్యున్నతి కోసం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో దళితవాళ్ల అభివృద్ధికి ప్రత్యేక జీవోలు జారీ చేశారని తద్వారే ఆయా వార్డులకు ప్రత్యేక నిధులు మంజూరు అవుతున్నాయా తప్ప అధికార పార్టీ కాదని, దళితులకు సంక్షేమ పథకాలు అందటం లేదని, ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాల తీరును ప్రశ్నించగా అధికార పార్టీకి చెందిన కౌన్సిల్ సభ్యులు పాలవలస ఉమామహేశ్వరరావు, ఇంటి గోవిందరావు, చోడిగంజి రమేష్ నాయుడు తదితరులు ప్రతిపక్ష వార్డు కౌన్సిల్ సభ్యులు బొత్స సురేష్ పై ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు తీరుపై ప్రశ్నించవద్దని ఎదురు దాడికి దిగారు. దీంతో కొంతసేపు అధికార ప్రతిపక్ష కౌన్సిల్ సభ్యులు మధ్య కేకలు తో కౌన్సిల్ సమావేశం హాల్ దద్దరిల్లింది. దీంతో మున్సిపల్ చైర్మన్ వెంకట మురళీ కృష్ణారావు స్పందిస్తూ పార్టీలకు రహితంగా అన్ని వార్డుల్లో అభివృద్ధికి నిధులు మంజూరు చేసే అభివృద్ధి చేస్తున్నామని, త్రాగునీటి కోసం ప్రభుత్వం సుమారు రూ. 94 కోట్లు మంజూరు చేసిందని, రాజా కాలేజ్ బైపాస్ రోడ్డు లో కాలువలు రోడ్ల నిర్మాణం కోసం 6 కోట్ల 50 లక్షలు నిధులు మంజూరయ్యాయని మున్సిపల్ లో అభివృద్ధి జరుగుతుంటే ప్రభుత్వం పైన ఎమ్మెల్యే పైన ఆరోపణ చేయడం తగదని అన్నారు. చైర్మన్ మాట్లాడుతూ మూడో వార్డులో సామాజిక మరుగుదొడ్ల భవనం నిర్మాణం కోసం టెండర్లు పిలిచిన ఎవరు రావటం లేదని రూ.3లు నిధులు మంజూరు చేస్తామని చెప్పిన పనులు చేయడానికి ఎవరు ముందుకు రావట్లేదని అందువలనే పనులు చేయించలేకపోయామని వివరణ ఇచ్చారు. మున్సిపల్ కమిషనర్ మూడోవార్డు సమస్యల పైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వార్డుల్లో విద్యుత్ పోల్స్ ను కూడా పూర్తిస్థాయిలో చేస్తామని అన్నారు.

మహిళలు రుతు సమస్యలను అధిగమించాలి

విశాలాంధ్ర-నెల్లిమర్ల: మహిళలు రుతు సమస్యలను ఎలా అధిగమించాలనే విషయాన్ని విశాఖపట్నం రెయిన్బో ఆసుపత్రి గైనకాలజిస్ట్ డాక్టర్ ఎ.నిహారికా వివరించారు. సోమవారం సెంచూరియన్ విశ్వవిద్యా లయంలో హౌ టు మెంటైన్ గుడ్ రీ ప్రొడెక్టివ్ అండ్ మెన్స్ట్రువల్ హెల్త్ అనే అంశంపై ఆమె ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు తమ ఆరోగ్యం పట్ల ఎక్కువ శ్రద్ధ కనబరచాలన్నారు. పోషక విలువలున్న ఆహారాన్ని తీసుకోవాలన్నారు. రుతు చక్రంలో వ్యత్యాసాలకు మన ఆరోగ్య పరిస్థితులు కారణమవుతాయన్నారు. సమతుల్య ఆహారం తీసుకోవడంతోపాటు ఎప్పటికపుడు రుతు సమస్యలు ఏర్పడినపుడు ఆందోళన చెందకుండా డాక్టరును సంప్రదించాలన్నారు. అలాగే పీసీవోడీ అండాశయంనకు సంబంధించిన సమస్యలు గురించి వివరిస్తూ వాటిని ఎలా అధిగమించాలో వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛాన్సెలర్ ప్రొఫెసర్ జి. ఎస్. ఎన్. రాజు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి ఎస్ వి రమణారావు, డిప్యూటీ రిజిస్ట్రార్ ఆర్ ఎస్ వర్మ, డీన్ డాక్టర్ ఎం ఎల్ ఎన్ ఆచార్యులు, కోఆర్డినేటర్ రీటారోయ్, ఐఆర్డీఎన్ ఎన్జీవో అధ్యక్షురాలు సిహెచ్ స్వాతిశ్రీ, చేయూత చైర్మన్ సురేంద్ర శ్రీరామ్, రెయిన్బో ఆసుపత్రి ప్రతినిధులు పాల్గొన్నారు.

పార్వతీపురం నియోజక వర్గంలో ఏనుగులగుంపు తిష్ట

విశాలాంధ్ర-సీతానగరం: గతఏడేళ్లుగా ఏనుగులు కురుపాం, పాలకొండ నియోజక వర్గాల్లోని పలుమండలాల్లో ఉండి రైతులను, పశు సంపదను ఇబ్బంది పెడుతుండగా గత వారంరోజులుగా పార్వతీపురం నియోజకవర్గంలో తిష్టవేశాయి. ఐదురోజులపాటు బలిజిపేట మండలంలోని వెంగాపురం, మిర్తివలస, బర్లి,సుభద్ర, శివరాం పురం గ్రామాల్లో ఉండగా సోమవారం సీతానగరం మండలంలోని సుభద్ర సీతారాంపురం బడే వలస మధ్యలోని పొలాల్లో ప్రత్యక్షమయ్యాయి. మైదానప్రాంతంలోకి ఏనుగులగుంపు రావడంతో తండోప తండాలుగా జనాలు తరలివచ్చి చూస్తున్నారు. గతవారం రోజులు వ్యవధిలో ఒకేసారి మిర్తివలసలోని రెండుఆవులను చంపిన ఏనుగులు పంటలను కూడా నాశనం చేస్తున్నాయని రైతులు చెబుతున్నారు. పంటల నష్టం సంగతి పక్కనపెడితే కార్తీక మాసంలో ఏనుగులను ముందువైపు నుండి చూస్తే శుభం కలుగుతుందని, అందుకే చూడటానికి వస్తున్నామని పలువురు మహిళలు చెప్పడం గమనార్హం. మూడు నియోజకవర్గాల్లో సుడిగాలి పర్యటన చేసిన ఏనుగులు మిగిలిన సాలూరు నియోజక వర్గంలో కూడా అడుగుపెడితే జిల్లాఅంతటా తిరిగినట్లే అవుతుందని పలువురు చర్చించు కోవడం అక్కడ కనిపించింది.

హత్య కేసులో నిందితులను బయట పెట్టాలి

విశాలాంధ్ర-విజయనగరం క్రైమ్: కేఎల్ పురంలో ఇటీవల జరిగిన హత్య కేసులో మిగిలిన నిందితులను బయట పెట్టాలని, హత్యకు గురైన నవీన్ కుటుంబానికి న్యాయం చేయాలని, హంతకుడు బ్రహ్మాజీ కుటుంబం నుంచి కాలనీ వాసులకు రక్షణ కల్పించాలని కోరుతూ కెఎల్ పురం బిసికాలనీ వాసులు సోమవారం జిల్లా ఎస్పీ దీపికా పాటిల్ ని విజ్ఞప్తి చేశారు. నవీన్ ను బ్రహ్మాజీ అలియాస్ బాలు ఒక్కడే చంపేసే పరిస్థితి లేదని, అలా అయితే నిందితుడు బాలుకి కూడా దెబ్బలు తగిలి ఉండేవని తెలిపారు. కుటుంబ సభ్యులంతా కలిసి లేదా బాలు సహచరంతా కలిసి హత్య చేసి ఉంటారని అనుమానం వ్యక్తం చేశారు. స్పందించిన ఎస్పీ సమగ్ర విచారణ జరిపిస్తామని హామీ ఇచ్చారు. వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ కు వెళ్లలని బాధితులకు ఎస్పీ సూచించారు. అనంతరం బాధితులు, కాలనీవాసులు అక్కడి నుంచి నేరుగా డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామిని కలిసి తమ సమస్యను విన్నవించుకున్నారు.

తాగునీటికి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు

విశాలాంధ్ర-విజయనగరం రూరల్: పట్టణ ప్రజలకు తాగు నీటికి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు చేపడుతున్నామని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి పేర్కొన్నారు. నగరంలో కొన్ని ప్రాంతాలలో తాగునీటి పంపిణీకి ఇబ్బందులు అలాగే బురద నీరు వస్తుందన్న ఫిర్యాదుల మేరకు కార్పొరేటర్లు నగర పాలక సంస్థ అధికారులపై ఒత్తిడి తెచ్చారు. ఈ విషయమై సమగ్ర పరిశీలన జరిపేందుకు సోమవారం ఉదయం డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి, పార్టీ శ్రేణులు,నగర పాలక సంస్థ అధికారులతో మధుపాడులో ఉన్న మంచినీటి పంపిణీ కేంద్రానికి చేరుకున్నారు. ముందుగా క్షేత్ర స్థాయిలో ఎదురవుతున్న ఇబ్బందులను అధికారులకు అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత పంపుహౌస్ వద్దకు చేరుకొని యంత్రాల పనితీరును పరిశీలించారు. అనంతరం ట్యాంకులు వద్దకు చేరుకుని ఇసుక నంచుల అమరిక విధానాన్ని గమనించారు. ఈ సందర్భంగా డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి మాట్లాడుతూ నగరంలో తాగునీటి ఇబ్బందులు, సమస్యలు లేకుండా నిరంతరం పర్యవేక్షిస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. తాటిపూడి రిజర్వాయర్ లో గేట్లు ఎత్తే సమయంలో నీటి బావుల చుట్టూ మట్టి పేరుకు పోతోందని, దీని వల్ల పైపుల ద్వారా బురద నీరు వస్తుందని గమనించామన్నారు. అందుకోసమే ప్రతి నీటి బావి చెట్టు 200 ఇసుక బ్యాగులను అమర్చే ప్రక్రియను ప్రారంభించామన్నారు. మధుపాడు నుండి నగరానికి 23 కిలోమీటర్ల మేర 51 కోట్ల రూపాయలతో గ్రావెటీ లైను వేసేందుకు ముఖ్యమంత్రి రెడ్డి దృష్టికి తీసుకువెళ్తున్నట్లు చెప్పారు. రామతీర్థం హెడ్ వాటర్ వర్క్స్ నుండి 25 డివిజన్ల కు తాగునీటి పంపిణీ జరుగుతుందన్నారు. ఆయా ప్రాంతాలలో ఇబ్బందులు లేవని మధుపాడలో కూడా సమస్యలను అధిగమించేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. త్వరలోనే ఏ డివిజన్ కు ఏ టైం కు నీటి పంపిణీ జరుగుతుందో లేదా ఇబ్బందులు తలెత్తినట్లయితే వాటిని ఎస్ఎంఎస్ లు ద్వారా నగర ప్రజలకు తెలియచెప్పే విధానాన్ని త్వరలో ప్రకటించబోతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో కమిషనర్ ఆర్ శ్రీ రాముల నాయుడు, ఎం ఈ కే శ్రీనివాసరావు, ఫ్లోర్ లీడర్ ఎస్వీవి రాజేష్, వైసిపి నగర అధ్యక్షులు ఆశపు వేణు, తదితర్లు పాల్గొన్నారు.

రేపు ఏపీ ఎన్జీవో తాలూకా యూనిట్ ఎన్నికలు

విశాలాంధ్ర-శృంగవరపుకోట: రేపు అనగా బుధవారం ఏపీ ఎన్జీవో సంఘం, యస్.కోట తాలూకా యూనిట్ ఎన్నికలు ఎన్జీవో సంఘ భవనంలో జరుపబడతాయని ఎన్నికల అధికారి జి. పైడిరాజు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. యస్.కోట, జామి మండలాల్లో గల ఉద్యోగులు అందరూ పాల్గొనాలని ఈ ఎన్నికల్లో పాల్గొనాలని ఎన్నికల అధికారి పైడిరాజు ఒక ప్రకటనలో కోరారు.

సమస్యలు తెలుసుకునేందుకే గడప గడప కార్యక్రమం

శృంగవరపుకోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

విశాలాంధ్ర-వేపాడ: గ్రామాల్లో ప్రతి వీదులలో సమస్యలు తెలుసుకునేందుకే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని శృంగవరపుకోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. సోమవారం మండలంలోని నీలకంఠరాజపురం పంచాయతీ శివారు భర్త వాణి పాలెం గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి సమస్యలు తెలుసుకుంటున్నారు.అలాగే సంక్షేమ పథకాలుకు అర్హులైన ప్రతి ఇంటికి అందుతున్నాయా లేదా అని ఆరా తీస్తున్నారు.అలాగే అవసరమైన అభివృద్ధి పనుల గురించి అడిగిన వెంటనే సచివాలయ వెల్ఫేర్ సమస్యలను రాయించి పనులు చేయించేందుకు నిధులు మంజూరు చేసి పనులు పూర్తి చేస్తామని హామీ ఇస్తున్నారు.అలాగే ప్రతి ఒక్కరికీ అర్హులైన వారికి సంక్షేమ పథకాలు ఆందనితచో సచివాలయంలో తమ పేర్లు నమోదు చేయించుకుని పథకాలు పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు (సతీష్) జడ్పీటీసీ శానాపతి అప్పారావు,మండల పార్టీ అధ్యక్షుడు ముమ్ములూరి జగన్నాథం వైస్ ఎంపీపీ అడపా ఈశ్వరరావు సర్పంచుల సంఘం అధ్యక్షుడు నిరుజోగి వెంకటరావు,కోపరేటివ్ అధ్యక్షులు వేచలపు రామ్మూర్తినాయుడు,మండల వ్యవసాయ సలహా కమిటీ అధ్యక్షులు ఈర్లి సన్యాశినాయుడు,గ్రామ సర్పంచ్ గొటివాడ దేవి, ఉపసర్పంచ్ కండిపల్లి పెదనాయుడు,పలు గ్రామాల సర్పంచ్లు కర్రీ యశోద, మురిపిండి గంగరాజు భోజంకి రామానాయుడు,కోలా సతీష్,నాయకులు గోకేడ సత్యంనాయుడు నిరుజోగి శ్రీనివాస్, బోడ్డు శ్రీను,చీపురుపల్లి వెంకటరమణ సచివాలయ సిబ్బంది గ్రామ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

విజిలెన్స్ అవగాహన వారోత్సవాలను ప్రారంభం

విశాలాంధ్ర-బెలగాం: అవినీతి వల్ల కలిగే సామాజిక రుగ్మతలను అరికట్టే ఉద్దేశంతో ప్రతి సంవత్సరం విజిలెన్స్ అవగాహన వారోత్సవాలను నిర్వహిస్తున్నామని పార్వతీపురం పోస్టల్ సూపరెంటెండెంట్ ఎన్.వి.ఎస్.ఎన్ రాజు అన్నారు. సోమవారం పార్వతీపురం పోస్టల్ సూపరెంటెండెంట్ కార్యాలయం వద్ద సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ ఆదేశానుసారం విజిలెన్స్ అవగాహన వారోత్సవాలను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ ఆదేశానుసారం ఈ ఏడాది తే 31.10.2022 దీసోమవారం నుండి తే 06. 11.2022దీ ఆదివారం వరకు విజిలెన్స్ అవగాహన వారోత్సవాలను నిర్వహిస్తున్నామని అన్నారు. అందులో ఉదయం 11.గంటలకు అందరూ సత్య నిష్టా ప్రతిజ్ఞ చేసామని, వారం రోజులు భారత తపాలాశాఖ ఆధ్వర్యంలో క్విజ్ లు, సెమినార్లు, వర్క్ షాప్ లు డిబేట్లు నిర్వహిస్తోందని, భారత తపాలాశాఖ ఆర్థిక సేవలన్నింటినీ కూడా ఆన్లైన్ లోనికి తీసుకొని వచ్చిందన్నారు. విజిలెన్స్ అవగాహన వారోత్సవాల్లో భాగంగా తపాలా శాఖ డిపాజిటర్లకు అందిస్తున్న సౌలభ్యాన్ని వినియోగించుకుని, తమ తమ డిపాజిట్లను పర్సనల్ వెరిఫికేషన్ చేసుకోవాల్సిందిగా ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తోందని తెలిపారు. ఎవరైనా వినియోగదారులు తాము తపాలాశాఖలో జరిపిన ఆర్థిక లావాదేవీలకు (బ్యాంకింగ్/ఇన్సూరెన్స్) అనుసంధానం చేయబడిన మొబైల్ నెంబరు కు ఎటువంటి మెసేజ్ రానియెడల 9490262268 నంబరును సంప్రదించాలన్నారు. ప్రజలు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.